సూర్య

www.suryaa.com

# ప్రజ్ఞ

suryaapragnamagazine@gmail.com

బుధవారం 28 మే 2025

పేజీలు 8







# కరెంట్ అఫైర్స్











**SSC, RRB EXAMS ★ GENERAL ENGLISH ★ REASONING**





ఎకానమి

ప్రజ్ఞ సంచిక కోసం

క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి



జాగ్రఫీ



బయాలజి

# తడి ఆరిన గొంతును తట్టి లేపే చేయి...

**ఆళ్ళగడ్డ ఆకాశంపై రుతుపవనాలు ఆవర్తనం చెందాయని మిత్రుడు మస్తాన్‌వలి ఈ రోజు ఉదయమే వీడియో తీసి మరీ నాకు పంపించారు. కొద్ది కొద్దిగా వర్షపు ధారలు ఆకాశం నుండి జాలువారుతున్నాయని అందుకనే వేడివేడి ఇరానీ చాయ్ విత్ కలై చాచా అంటూ కూడా ఇమేజ్ పెట్టారు. నిజం. వర్షం అందరికీ అవసరం. అందరి అవసరాలకి అవసరం.**

తడి ఆరిన నేలతల్లిని తట్టిలేపే హస్తం వర్షం. సరిగ్గా రెండు సంవత్సరాలు వర్షం కురవ లేదను కోండి... కరువు వచ్చి జనాలు వలస వెళ్ళాల్సిందే. అచ్చం ఇలాంటి కరువేనంట 1833లో గుంటూరులో ప్రకాశం, కృష్ణా, ఉభయగోదావరి జిల్లాలలో వచ్చింది. జనాలు కొబ్బరిచిప్పలు, మామిడి టెంకెలు, పైపెచ్చు ఇసుక తిని ఊపిరి పోసుకున్నారు. మరి కొంత మంది అయితే ఆకలికి ఆగలేక బ్రిటీష్‌వారి సహాయ శిబిరాలలో ఉడికీ ఉడకని అన్నం తిని చనిపోయేవారట. రేపు తినగలమో లేదో, దొరుకుతుందో లేదో అని తినీ తినీ ఊపిరాడక చనిపోయేవారు. ఇలా వేలకొద్దీ శవాలు పేరుకుపోయేవి. ఈ శవాల్లో ఊపిరితో ఉన్నవారిని బ్రిటీష్ వారు వెదికి బతికించి బువ్వ పెట్టేవారు. దీనిని గమనించిన ఆర్థర్ కాటన్ గోదావరి నీటిని ఒడిసిపట్టి ధవళేశ్వరం వద్ద ఆనకట్ట కట్టి గోదావరి జిల్లాలో ప్రజలకు కడుపునిండా అన్నం పెట్టి దేవుడయ్యారు. ఇందుకే ఉభయగోదావరి జిల్లాలలో పంటపొలాలు, కాలువల వద్ద కాటన్ విగ్రహాలు దర్శనమిస్తుంటాయి.

మనిషి లేదా మానవజాతి కష్టాలలో ఉన్నపుడు తప్పనిసరిగా ఆపన్నహస్తం తట్టిలేపుతుంది. మనిషిని బతికిస్తుంది. ఫ్రాన్స్ ఇంగ్లాండ్ యుద్ధాలపుడు తీవ్రంగా గాయపడి కొన ఊపిరితో ఉన్న సైనికులకు వైద్య సేవలు అందించినది ఫ్లోరెన్స్ నైటింగెల్. అంతవరకెందుకు మన మదర్ థెరిస్సా దీనార్తులకి ఆపన్నహస్తం అందించి మన మధ్యనే 1997 సంవత్సరంలో చనిపోయారు. మరి మన రమణ మహర్షి ఎందరిలో ధైర్యాన్ని నింపారు. ఎందరికి స్వాంతన కలిగించారు!. అరుణాచలాన్ని మానసిక సంరక్షణా కేంద్రంగా నిలిపారు. ఈ భూమిపై ప్రాణం పోసుకొని పుట్టిన నిరుపేదకే కాదు, రాజాధిరాజులకు కష్టాలు తప్పవు. కారణం కర్మ అన్నారు రమణ మహర్షి. అహం బ్రహ్మాస్మి అంటోంది వేద సాహిత్యం. ఐయామ్ దట్ ఐయామ్ అంటోంది బైబిల్. ఐయామ్ ది ట్రూత్ అంటోంది ఖురాన్. తేడా ఏముంది? వివాదానికి తావే ముంది? మతములన్నియూ మాసిపోవును, చివరికి జ్ఞానమొక్కటే నిలిచి గెలుచును అన్నారు గురజాడ. హల్వా, కాజా, బాదుషా, జాంగ్రీ, గులాబ్‌జామూన్, రసగుల్లా వగైరా అన్ని తియ్యగానే ఉంటాయి. కానీ ఒక్కొక్కరికి ఒక్కోటి నచ్చుతుంది.

సహజంగానే మనిషి మంచోడు. కాలక్రమేణా స్వార్థం పెరిగి చెడ్డవాడయినాడు. తన బిడ్డలను స్కూలుకి పంపేటపుడు కొన్ని తినుబండారాలను కూడా ఇస్తూ తల్లి ఇలా అంటుంది.. "పిల్లలూ ఎవరికీ పెట్టకుండా మీరే తినండి" తన బిడ్డలు బాగుండాలన్న స్వార్థం అవసరం. కొంత పక్కవారికి కూడా పెట్టండి అని ఎందుకు అనటం లేదు? కారణం విశాల మనస్సు తగ్గటం వల్ల. నా చిన్నపుడు మా ఊరికి ఒక పేద కుటుంబం గంపెడు పిల్లలతో బతకటానికి వచ్చింది. వారికి నిజానికి నిలువ నీడలేదు. ఇంతలో ఊర్లో వారందరూ తలో చేయి వేసి అతనికి వారం రోజుల్లో ఒక పూరిల్లు కట్టి ఇచ్చారు. ఊరి సర్పంచ్ బియ్యం ఇచ్చారు. పంతులు గారు వారి పిల్లలకి ఉచితంగా ప్రైవేటు చెప్పారు. మహిళలు తాము దాచుకున్న చీరల్లో కొన్ని వారికిచ్చారు. గుడి ఆచార్యుల వారు చేతి ఖర్చులకి డబ్బులిచ్చారు. దీనితో ఆ కుటుంబం నెలరోజులకే తెరిపిన పడింది. కొంతమంది యాదవ సోదరులు మేకలను ఇచ్చారు. వీటిని పెంచుకుంటూ మేపుకుంటూ మరికొంత స్థిర జీవనానికి అలవాటు పడేటట్టు చేసారు. పాపం ఆ కుటుంబము అప్పట్లో ఎక్కడ నుండి వచ్చిందో తెలియదు కానీ నేటికీ వాళ్ళ మనవళ్ళు మా వూరి జనాల్లో కలసిపోయారు. తమ ఊరి పేరును మా ఊరే అని ఆధార్ కార్డులో చేర్చేసుకున్నారు. మనం మనుషులం. జ్ఞానులం. ఆలోచించగలం, నవ్వగలం, ఏడవగలం. సహాయం చేయగలం. ఇవన్నీ మనమేగా చేసేది.

ప్రయాణం చేస్తుంటాం. ఆక్సిడెంట్ అవుతుంది. ఈలోపు ఎవరు కాపాడాలి? మనతో పాటే మన వెనుకో, ముందో ప్రయాణం చేస్తున్న మనుషులు పరుగెత్తుకొస్తారు. లేపుతారు. నీళ్ళు ఇస్తారు. తట్టి లేపుతారు. వాహనానికి ఫోన్ చేసి వైద్యానికి ఆసుపత్రికి పంపుతారు. ఇదే కదా తడారిపోయిన గొంతుకు దొరికే ఆపన్నహస్తం.

**మనిషి లేదా మానవజాతి కష్టాలలో ఉన్నపుడు తప్పనిసరిగా ఆపన్నహస్తం తట్టిలేపుతుంది. మనిషిని బతికిస్తుంది. రమణ మహర్షి, మదర్ థెరిస్సా, సర్ ఆర్థర్ కాటన్, డొక్కా సీతమ్మ, ఫ్లోరెన్స్ నైటింగెల్ వంటి వారు ఆపన్నహస్తం అందించి మానవజాతిని జాగృతం చేశారు. అంతెందుకు నలుగురు నాలుగు చేతులు వేస్తే తడి ఆరిపోయిన గొంతుకను తట్టి లేపే చేతులమవుతాము. మీకు తెలుసా, మనం ఎదుటివారికి ఎంతో కొంత సాయం చేసినపుడు మన మనసుకి నిజమయిన సంతోషం కలుగుతుంది.**



డొక్కా సీతమ్మ ఏమిటి? అందరిలాగా ఆవిడ కూడా బతకవచ్చు. బతికి ఉంటే బ్రిటీష్ వారి ప్రశంసాపత్రాలను ఆవిడ పొందేవారా? కట్టెల పొయ్యి మీద వంట వండి వచ్చిన వారందరికీ స్వయంగా భోజనం వడ్డించేవారు. ఆ రోజుల్లో కాలినడకన, మరియు బండ్లపై వెళ్ళేవారి పిల్లలు ఆకలేస్తుంది అని ఏడుపు లంకించుకుంటే ఆగండ్రా అన్నపూర్ణమ్మ సీతమ్మ ఇల్లు వస్తుంది, అక్కడ కడుపునిండా అన్నం తిందురుగాని అని అనే వారట.


కష్టాలు తట్టుకోలేక ఆత్మహత్యకు సిద్ధమయిన ఒక శిష్యుడిని చూసి రమణ మహర్షి ఇలా అన్నారట " ఒక విస్తరిని కుట్టాలంటే ఎంత శ్రమో మీకు తెలుసా? అడవికి పోవాలి, ఆకులను ఏరి తేవాలి, వాటిని ఎండబెట్టాలి, పుల్లలు తేవాలి, వాటిని సన్నగా చీల్చాలి, అపుడు ఈ ఎండిన ఆకులను ఒకదానికొకటి అంటుకునేటట్టు గుండ్రంగా కుట్టాలి. ఇంత శ్రమపడి కుట్టిన ఆకుని అవతల పారేస్తామా? అదెందుచేత కుట్టబడిందో ఆ పని అయిన తరువాత గాని పారేయం, అంటే దానిలో భోజనం చేసిన తరువాత గాని పారేయం". మనిషి జన్మించినది కూడా అర్ధాంతరంగా చనిపోవటానికి కాదుగా. ఎంతో పుణ్యం చేసుకుంటే గాని ఈ మానవ జన్మ రాదు. దేహాన్ని చంపడం కాదు, అహంకారాన్ని చంపుకోవాలి అన్నారు రమణ మహర్షి.


నా మిత్రుల్లో ఒకరు ఇటీవల చనిపోయారు. తాను నాకు డిగ్రీ క్లాస్‌మేట్ కూడా. పెద్దగా కలిగిన కుటుంబం కాదు. ఇంకో అమ్మాయికి పెండ్లి చేయాలని తను మాటల మధ్యలో తరచుగా అంటూ ఉండేవాడు. ఈ లోపు గుండెపోటుతో తాను చనిపోయాడు. డిగ్రీ క్లాస్‌మేట్‌లమైన మేము కొందరము తలో కొంత వేసుకొని తన భార్యకి ఇవ్వాలని నిశ్చయించుకున్నాము. నా వంతుగా నేను పదివేలు ఇచ్చాను.

ఇలా ఒక 50వేలు పోగు చేసాం. ఇంకా అమౌంట్ కలెక్ట్ చేసే పనిలో ఉన్నాము. కుదిరితే త్వరలో ఆవిడకు డబ్బులు అందిస్తాము. ఆవిడ వైద్య ఖర్చులకు కూడా డబ్బు అవసరం. ఏదో తలో కొంత వేసుకొని ఆవిడకు ఇవ్వడానికి ప్రయత్నాలు చేస్తున్నాము. ఆమెకు ఇచ్చినపుడే నాకు కూడా అనంతమయిన సంతోషం కలుగుతుంది. నలుగురు నాలుగు చేతులు వేస్తే తడి ఆరిపోయిన గొంతుకను తట్టి లేపే చేతులమవుతాము. మీకు తెలుసా, మనం ఎదుటివారికి ఎంతో కొంత సాయం చేసినపుడు మన మనసుకి నిజమయిన సంతోషం కలుగుతుంది. మనం అన్నం తినేటపుడు మనం తినే దానిలో ఎదుటివారికి రెండు ముద్దలు పెట్టినపుడు, ఆ పెట్టిన ముద్దలను వారు ఎంతో ఆప్యాయంగా తింటున్నపుడు, మనం వారివైపు చూస్తూ సంతోష పడినపుడు, మనం నిజంగా నిజమయిన మనుషులం.



హిస్టరీ రఫీసార్
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238



# ఎకానమి

## APPSC, TGPSC గ్రూప్-1, 2 JL, DL

(గతవారం తరువాయి)

### పేదరికం - ప్రాక్టీస్ బిట్స్

**52. గ్రామీణ పేదరికాన్ని తగ్గించడంలో, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థలు (డిఆర్‌డిఏ) ఎలా తోడ్పడుతున్నాయి?**

ఎ. దేశంలో వెనుకబడిన ప్రాంతాలలో డిఆర్‌డిఏలు పంచాయితీ రాజ్ సంస్థలుగా పనిచేస్తున్నాయి.

బి. పేదరికం, పోషకాహార లోపాలకు గల కారణాలపై శాస్త్రీయ అధ్యయనాన్ని చేపట్టి వివరణాత్మకమైన పరిష్కార చర్యలను సిద్ధం చేస్తుంది.

సి. పేదరిక వ్యతిరేక కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయటానికి డిఆర్‌డిఏలు ఇంటర్ సెక్టోరల్ మరియు ఇంటర్ డిపార్ట్‌మెంటల్ సమన్వయం మరియు సహకారాన్ని పొందుతాయి.

డి. పేదరిక నిరోధక కార్యక్రమాల నిర్వహణ, మరియు వాటికోసం ఉద్దేశించిన నిధులను పర్యవేక్షించి, సమర్థవంతంగా వినియోగించబడ డంలో డిఆర్‌డిఏలు బాధ్యత వహిస్తాయి.

పైన ఇచ్చిన స్టేట్‌మెంట్‌లలో ఏవి సరైనవో గుర్తించుము.

1. సి మరియు డి మాత్రమే
2. డి మాత్రమే సరైనది
3. ఎ,బి,సి,డిలు సరైనవి
4. ఎ,బి,సిలు మాత్రమే సరైనవి.

జవాబు : 1

**53. గ్రామీణాభివృద్ధి అంటే**

ఎ. సర్వేలు నిర్వహించడం, డేటాను రికార్డ్ చేయడం మరియు జనాభా గణాంకాలపై సమాచారాన్ని సేకరించడం.

బి. గ్రామీణ జీవితాలను మెరుగుపరచడం, ప్రజల ప్రాథమిక అవసరాలను తీర్చడం, గ్రామీణ ప్రజలను సామాజిక, సాంస్కృతిక మరియు ఆర్థిక కార్యక్రమాలలో పాల్గొనేలా ప్రోత్సహించడం.

సి. చట్టాలు మరియు నిబంధనలను ప్రవేశపెట్టడం

డి. ప్రాథమిక స్థాయిలో రాజకీయ సంస్థలకు సంబంధించిన కొత్త విధానాలను ప్రవేశపెట్టడం.

జవాబు : బి

**54. భారతదేశంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కింది వాటిలో ఏది ముఖ్యమైనది?**

ఎ. గ్లోబల్ మార్కెట్ విస్తరణ

బి. కుటీర పరిశ్రమల స్థాపన

సి. సామాజిక మౌలిక సదుపాయాల కల్పన

డి. ఎన్‌జిఓలు

సమాధానం : సి

**55. జే.సి. కుమారప్ప ఒక ఫ్రేమ్‌వర్క్‌ను ప్రతిపాదించారు. కింది వానిలో దేనిని నొక్కి చెప్పారు?**

ఎ. నీటి పారుదల సౌకర్యాలను విస్తృతపరచడం

బి. శ్వేత విప్లవం

సి. హరిత విప్లవం

డి. గ్రామీణ పారిశ్రామికీకరణ

జవాబు : డి

**56. భారతదేశంలో గ్రామీణాభివృద్ధికి సంబంధించి శిక్షణ మరియు పరిశోధనలు చేసే సంస్థ ఈ క్రింది వానిలో**

ఎ. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ & పంచాయితీరాజ్

బి. రూరల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెవలప్‌మెంట్

సి. నేషనల్ రూరల్ ఇన్‌స్టిట్యూట్

డి. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థలు

జవాబు : ఎ

**57. ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన (పిఎమ్‌జిఎస్‌వై) కు సంబంధించి సరైన అంశాన్ని గుర్తించుము.**

ఎ. పిఎమ్‌జిఎస్‌వైని మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ 2000 సంవత్సరంలో ప్రారంభించారు.

బి. ఈ పథకం ప్రస్తుతం మూడవదశ (పిఎమ్‌జిఎస్‌వై-3)లో ఉంది. దీనిని మాజీ ఆర్థికమంత్రి అరుణ్ జైట్లీ 2018-19 బడ్జెట్ ప్రసంగంలో ప్రారంభించారు.

సి. ఈ పథకం క్రింద ప్రస్తుతం 5,99,090 కి.మీ. మేర రహదారిని నిర్మించడం జరిగింది.

డి. మైదాన ప్రాంతాల్లో 500 కంటే ఎక్కువ జనాభా మరియు కొండ ప్రాంతాల్లో 250 కంటే ఎక్కువ జనాభా ఉన్న నివాసాలకు రోడ్డు కనెక్టివిటీని అందించడం ఈ పథకం లక్ష్యం.

పై అంశాలలో సరైనది గుర్తించుము.

1. ఎ,డి మాత్రమే
2. సి,డి సరైనవి
3. ఎ,సి,డి
4. ఎ,బి,సి,డి సరైనవి.

జవాబు : 4

**58. ఆడపిల్లల తిరస్కరణలను రక్షించడంద్వారా లింగ వివక్షను నిరోధించడం ఏ పథకం లక్ష్యంగా ఉంది?**

ఎ. జనని పథకం

బి. ఇంటిగ్రేటెడ్ చైల్డ్ ప్రొటెక్షన్ స్కీమ్

సి. అన్న అమృత హస్తం

డి. బాలికా శిశు రక్షణ పథకం.

జవాబు : డి

**59. జననీ సురక్ష యోజన అనేది ఒక**

ఎ. 100% రాష్ట్ర ప్రాయోజిత పథకం

బి. 100% కేంద్ర ప్రాయోజిత పథకం

సి. కేంద్ర, రాష్ట్రాల వాటా 50:50

డి. 100% ప్రైవేట్‌రంగం స్పాన్సర్ చేయబడుతుంది.

జవాబు : బి

**60. జననీ సురక్ష యోజన (జెయస్‌వై) ని జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ (ఎన్ఆర్‌హెచ్ఎమ్) కింద కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. ఈ కింది వాటిలో ఈ పథకం యొక్క లక్ష్యాలు ఏవి?**

ఎ. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాల్లోని గర్భిణీ స్త్రీలకు మెరుగైన ఆహారం అందించడం.

బి. ఆరోగ్య కేంద్రంలో డెలివరీ సమయంలో మరియు ప్రసవానంతరం సంస్థాగత సంరక్షణను అందించడం.


సి. ప్రసూతి మరణాల మరియు శిశు మరణాల రేటును తగ్గించడం.

డి. అర్హత కలిగిన గర్భిణీ స్త్రీలు ప్రభుత్వ లేదా గుర్తింపు పొందిన ప్రయివేటు ఆరోగ్య సదుపాయం పొందిన తల్లి వయసు మరియు పిల్లల సంఖ్యతో సంబంధం లేకుండా నగదు సహాయం పొందటానికి అర్హులు.

పై స్టేట్‌మెంట్‌లను అనుసరించి సరైన సమాధానం ఎంచుకొనుము.

1. ఎ,బి,సి మరియు డి
2. ఎ మరియు డి
3. బి,సి మరియు డి
4. బి మరియు డి

జవాబు : 3




(గత సంచిక తరువాయి)

### ప్రభుత్వ పథకాలు

**ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (పిఎమ్ఎఫ్‌బివై) :**

- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 18, ఫిబ్రవరి 2016న ప్రారంభించారు.
- రైతుల ఆదాయాన్ని స్థిరీకరించడంలో సహాయపడే పంట వైఫల్యానికి వ్యతిరేకంగా సమగ్ర బీమా రక్షణను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది.
- ఈ పథకం వన్ నేషన్ - వన్ స్కీమ్ థీమ్‌కు అనుగుణంగా రూపొందించబడింది.
- ఇది జాతీయ వ్యవసాయ బీమా పథకం మరియు సవరించిన జాతీయ వ్యవసాయ బీమా పథకం అనే రెండు పథకాలను భర్తీ చేస్తుంది.

**లక్ష్యాలు :**

1. ప్రకృతి వైపరీత్యాలు, తెగుళ్ళు, వ్యాధుల ఫలితంగా నోటిఫై చేయబడిన ఏదైనా పంట విఫలమైనపుడు రైతులకు బీమా కవరేజ్, ఆర్థిక సహాయం అందించబడుతుంది.
2. వ్యవసాయంలో కొనసాగేలా రైతుల ఆదాయాన్ని స్థిరీకరించడం.
3. వినూత్న మరియు ఆధునిక వ్యవసాయ పద్ధతులను రైతులు అనుసరించేలా ప్రోత్సహించడం.
4. వ్యవసాయ రంగానికి రుణప్రవాహాన్ని నిర్ధారించడం.

**ప్రీమియం :**

- అన్ని ఖరీఫ్ పంటలకు (ఆహారం మరియు నూనెగింజలు) 2% మరియు అన్ని రబీ పంటలకు 1.5% మాత్రమే ఏకరీతి ప్రీమియం రైతులు చెల్లించాలి.
- వార్షిక వాణిజ్య మరియు ఉద్యాన పంటల విషయంలో రైతులు చెల్లించవలసిన ప్రీమియం 5% ఉంటుంది.
- 2016-17లో ప్రారంభమైనప్పటి నుండి 56.96 కోట్ల దరఖాస్తులు రాగా 1,54,469 కోట్ల క్లెయిమ్‌లు చెల్లించబడ్డాయి.

**స్కిల్ ఇండియా మిషన్ (యస్ఐఎమ్) :**

- 2015లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్కిల్ ఇండియా మిషన్‌ను ప్రారంభించారు.
- 2022నాటికి దేశంలో 40 కోట్ల మందికి పైగా వివిధ నైపుణ్యాలలో శిక్షణ ఇవ్వడం ఈ పథకం ప్రధాన ఉద్దేశ్యం.

**ప్రధానమంత్రి కౌసల్ వికాస్ యోజన (పిఎమ్‌కెవివై) :**

- ఈ పథకం 2015లో ప్రారంభించబడినది.
- పెద్ద సంఖ్యలో భారతీయ యువత పరిశ్రమకు సంబంధించిన నైపుణ్య శిక్షణను పొందేలా చేయడం, వారికి మెరుగైన జీవనోపాధిని కల్పించడం ఈ పథకం లక్ష్యాలు.

**మేక్ ఇన్ ఇండియా :**

- సెప్టెంబరు 2014లో మేక్ ఇన్ ఇండియా చొరవను ఆవిష్కరించారు.

**లక్ష్యాలు :**

- భారతదేశాన్ని గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ పవర్ హౌస్‌గా రూపొందించడం.
- తయారీ రంగం యొక్క సహకారాన్ని జిడిపికి 25%కి పెంచడం.
- 2022 నాటికి 100 మిలియన్ల ఉద్యోగాలను సృష్టించడం
- దేశంలో వ్యాపారాన్ని సులభతరం చేయడం.
- విదేశీ సంస్థలకు మాత్రమే కాకుండా దేశీయ కంపెనీలు తమ ప్లాంట్లను దేశంలో ఏర్పాటు చేసుకోవటానికి ప్రోత్సాహాన్ని అందించడం.
- అయితే తయారీ రంగం యొక్క జిడిపి వాటా 2022 నాటికి 25%కి చేరుకుంటుందని అంచనా వేయబడింది. అయితే వాస్తవానికి 2013-14లో 16.7% నుండి 2023-24లో 15.9%కి పడిపోయింది.

**స్టార్టప్ ఇండియా :**

- స్టార్టప్ ఇండియా, జనవరి 16, 2016లో ప్రారంభమైనది.
- దేశంలో ఇన్నోవేషన్ మరియు స్టార్టప్‌ల వృద్ధి కోసం బలమైన పర్యావరణ వ్యవస్థను నిర్మించే లక్ష్యంతో స్టార్టప్ ఇండియా యాక్షన్ ప్లాన్‌ను ప్రధాని ప్రారంభించారు.
- దేశ నిర్మాణానికి, సామాజిక ఆర్థికాభివృద్ధికి మరియు స్వావలంబనకు దోహదపడే స్టార్టప్‌లను గుర్తించి ప్రోత్సహించేందుకు 2022లో జనవరి 16ని జాతీయ స్టార్టప్ డేగా ప్రధాని ప్రకటించారు.
- ఈ పథకం క్రింద ప్రభుత్వం, అంకుర పరిశ్రమల స్థాపనను ప్రోత్సహించడానికి పన్ను, సబ్సిడీ, మూలధన సబ్సిడీలను ప్రకటించింది.
- స్టార్టప్ పరిశ్రమ అభివృద్ధికై ప్రభుత్వం మూడు సంవత్సరాల పాటు ఆదాయ పన్ను మినహాయింపును ప్రకటించింది.

**స్టాండ్ - అప్ ఇండియా పథకం :**

- ఏప్రిల్ 5, 2016లో ప్రారంభమైనది.
- ఈపథకం 2025 సంవత్సరంవరకు పొడిగించబడినది.
- యస్‌సి, యస్‌టి మహిళా పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించడం ప్రధాన ఉద్దేశ్యం.

1కోటి రూపాయల వరకు ఋణ సౌకర్యాన్ని అందించబడుతుంది.

- గత 7సంవత్సరాల్లో 1,80,636 ఖాతాలకు సంబంధించి ఈపథకం క్రింద రూ.40,710కోట్లు మంజూరు చేయ బడ్డాయి.
- ఈపథకం క్రింద ఇచ్చిన ఋణాలలో 80% పైగా మహిళలకు అందించబడ్డాయి.



ఎం.అన్నారెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ
హనుమకొండ.

# GENERAL ENGLISH for All Competitive Exams

1. The phone Can you answer it, please?
Choose the sentence with correct option .
a) rang b) rings
c) is ringing d) ring

2. Listen ! Somebody at the door.
Choose the correct option to complete the sentence.
a) is knocking b) knocks
c) is knocks d) was knock

3. Countries are always issuing stamps to important events.
Fill in the blank with the correct option.
a) celebrate b) celebrated
c) celebrates d) celebration

4. They in New York for the past ten years.
a)are staying
b) had being staying
c) have been staying
d) has been staying

5. If she had worked hard , she in her career.
Choose the suitable option.
a) would succeed
b) would have succeeded
c) succeed d) will be succeeding

6. Identify the correct verb form to complete the sentence.
A : When will you reach there ?
B : I tomorrow.
a) reaching b) reaches
c) would reached d) will reach

7 . We for the guest, when you arrived yesterday.
Choose the suitable answer.
a) waiting b) were waiting
c) has waited d) are waiting

8. She her home work just now.
Choose the suitable answer.
a) completed b) has completed
c) have completed d) had completed

9. She dance since 2015.
Identify the verb form to complete the sentence.
a) learnt b) is learning
c) was learning
d) has been learning

10. Had he taken care of his parents, he them."
Choose the correct option to complete the sentence.
a) had saved b) could have saved
c) could has saved d) could had saved

11.They the meeting at 10 PM yesterday .
Choose the correct option to complete the sentence.
a) winded up b) wounded up
c) wound up d) wind up

12. The committee will looking into the matter in its next meeting.
Identify the suitable word to make the sentence complete.
a) be b) have
c) being d) has

13. The girl was regular to college ,but she to college on that particular day.
a)did not going b) did not went
c) did not gone d) did not go

14. Choose the correct option to complete the sentence.
When Rani Rajani's house, Rajani had already left for the airport.
a) reached b) reaching
c) had reached d) has reached

| Group/Time | Present | Past | Future |
|---|---|---|---|
| Simple | verb / verb + s am/is/are | the second form (regular/irregular) | will + verb |
| Continuous | am/is/are + verb + ing | was/were + verb + ing | will be + verb + ing |
| Perfect | have/has + the third form | had + the third form | will have + the third form |
| Perfect Continuous | have/has been + verb + ing | had been + verb + ing | will have been + verb + ing |

## TENSES

15. The study reveals that spending excessive time with mobile phone the cognitive level of the Children
Identify the appropriate option.
a) affects b) affecting
c) affect d) affected

16. She the party, had she been invited.
Choose the correct option to make the sentence grammatically correct.
a) would being attended
b) would be attended
c)would has attended
d) would have attended

17. A) What is the sound about ?
B) Somebody in the room !
Choose the correct option complete the sentence.
a) cried b) is crying
c) had cried d) has cried

18. The Cricket Board presented a telecast of the final match.
Choose the appropriate word to complete the sentence.
a) living b) live
c) alive d) lived

19. Choose the correct option to complete the sentence.
A : When did you to Australia?
B : I went to Australia last week.
a) went b) gone
c) going d) go

20. Ravi to work tomorrow .
Fill in the blank with the correct option.
a) will be going b) will going
c) was going d) gone

21. Choose the correct form of the verb to fill in the blank .
Small boys ice cream
a) will liked b) likes
c) are liking d) like

22. Identify the word (s) to fill in the blank .
I'm very tired. I lie down for an hour
a) am going to b) need
c) am willing to d) can

23. Choose the correct phrase to fill in the blank in the sentence
They living here since 1999.
a) have been b) has been
c) are being d) have being

24. It was warm, so I my coat ( take )
Fill in the blank with the correct form of the word given in the bracket.
a) have taken b) am taking
c) took d) was taking

25. Recently the Governor a committee to review the curriculum.
Choose the correct option to complete the sentence.
a) have constituting b) had constitutes
c) have constituted d) has constituted

26. Choose the correct option to complete the following sentence.
Last year ,they ...........New York.
a) visited b) have visited
c) are visiting d) had visited

27. Choose the correct option to complete the sentence.
A : Who are coming to the party ?
B : Two of my friends to the party
. a) were coming b) are coming
c) is coming d) have coming

28. Choose the correct option to complete the following sentence .
I a movie just before you arrived .
a) have watched
b) have been watched
c) were watching d) had watched

29. As per the rule, Whoever comes first first.
Choose the appropriate word to complete the sentence.
a) will be served b) was served
c) were served d) has being served

30. One of my childhood friends in Hyderabad since 2015.
Choose the appropriate word to complete the sentence.
a) has been living b) has lived
c) is living d) had been living

31. Look ! Some body us.
Choose the correct option to complete the sentence.
a) is coming b) is approaching
c) was approached
d) is being approached

32. Before I got my first job as a writer, I work as a proof reader.
The word "work " has to be replaced by :
a) had worked b) am working
c) had work d) would working

33 . She the town several days ago.
Choose the correct verb from to fill in the given blanks
a) leaves b) left
c) had left d) has left

34. He on an email when I reached his home .
Choose the correct verb form
a) is working b)work
c) was working
d) had been worked

35. Sarath is reading a book right now.
The above sentence is in
a) the present perfect tense
b) the past continuous tense
c) the present continuous tense
d) the future simple tense

KEY
1.(c) 2.(a) 3.(a) 4.(c) 5.(b) 6.(d) 7.(b) 8.(b) 9.(d) 10.(b) 11.(c) 12.(a) 13. (d) 14.(a)15.(a) 16.(d) 17.(b) 18.(b) 19.(d) 20.(a) 21.(d) 22.(a) 23.(a) 24.(c) 25.(d) 26.(a) 27.(b) 28.(d) 29.(a) 30.(a) 31.(b) 32.(a) 33.(b) 34.(c) 35.(c)

KVR Sir,
KVR English Academy app
Cell 9391057113




APPSC,TGPSC, DSC, SSC, RRB, POLICE and Other Competitive Exams

# కరెంట్ అఫైర్స్

### ముగిసిన యుద్ధం

భారత్-పాకిస్థాన్‌ల మధ్య నాలుగు రోజులపాటు జరిగిన సాయుధ సంఘర్షణ పూర్తిస్థాయి యుద్ధంగా మారకముందే ముగిసింది. పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు ఏప్రిల్ 22న పహల్గాంలో భారత టూరిస్టులను వారి భార్యాబిడ్డల ముందు దారుణంగా కాల్చిచంపిన సంఘటన ప్రపంచాన్ని కుదిపేసింది. లష్కరే తోయిబా నుంచి విడివడిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్ అనే నిషేధిత సంస్థకు చెందిన ఈ టెర్రరిస్టులకు పాక్ అన్ని రకాల సహాయ సహకారాలు అందించినట్లు భారత్ ప్రాథమిక దర్యాప్తులో బయటపడింది. దీనికి ప్రతీకారంగా భారత్ మే 7న పాకిస్థాన్, ఆక్రమిత కశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్ర స్థావరాలపై



లాంగ్‌రేంజ్ ఆయుధాలతో దాడులు చేసింది. దానికి పాక్ ఎదురుదాడికి దిగడంతో భారత్ కూడా స్పందించి గట్టిగా తిప్పికొట్టింది. భారత్ దాడుల్లో పాక్ సైన్యానికి బలమైన ఎదురుదెబ్బలు తగలడంతో పాక్ ప్రధాని షాబాజ్ షరీఫ్ అణ్వస్త్ర నేషనల్ కమాండ్ అథారిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. దీంతో ఇది అణు యుద్ధానికి దారితీస్తుందనే ఆందోళన మొదలైంది.

ఆ దశలో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ నుంచి అకస్మాత్తుగా కాల్పుల విరమణ ప్రకటన వెలువడింది. ఆ తర్వాత కాసేపటికి కాల్పుల విరమణను ధ్రువీకరిస్తూ భారత్ కూడా ప్రకటన విడుదల చేసింది. "నిర్ణీత లక్ష్యాలేవీ సాధించకుండా, పాక్ నుంచి ఎలాంటి హామీలూ పొందకుండా కాల్పుల విరమణకు అంగీకరించడం ఏమిటి? అది కూడా ట్రంప్ దీనిని ప్రకటించడం ఏమిటి?" అంటూ వివిధ వర్గాల నుంచి వచ్చిన ప్రశ్నలు ప్రభుత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేశాయి. కొందరు బీజేపీ మద్దతు దారులు సైతం ఈ విషయంలో మోదీ ప్రభుత్వాన్ని విమర్శించారు. పైగా ఒప్పందాన్ని ఉల్లంఘించి పాక్ రెండు గంటల్లోనే భారత్‌పై దాడికి దిగడంతో ఈ విమర్శలు మరింత తీవ్రమయ్యాయి. చివరికి కాల్పులు ఆగిపోవడంతో పరిస్థితి సద్దుమణిగింది.

వాస్తవానికి భారత విదేశాంగ మంత్రి జైశంకర్‌తోను, పాక్ ప్రధాని షరీఫ్‌తోను అమెరికా విదేశాంగ మంత్రి రూబియో చర్చలు జరిపారు. దీంతో కాల్పుల విరమణ కోసం అమెరికా ప్రయత్నాలు చేస్తోందని అందరూ భావించారు. అయితే ఆ తర్వాత కాసేపటికే అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ మాట్లాడుతూ భారత్, పాక్ వివాదంతో అమెరికాకు సంబంధం లేదని, తాము అందులో జోక్యం చేసుకోబోమని ప్రకటించారు. ఇది జరిగిన కొన్ని గంటల్లోనే తమ మధ్యవర్తిత్వం వల్ల రెండు దేశాలూ కాల్పుల విరమణకు అంగీకరించినట్లు ట్రంప్ ప్రకటన వచ్చింది. 5 గంటల నుంచి కాల్పుల విరమణ అమలులోకి వచ్చిందని భారత్ చెప్పిన కాసేపటికే పాక్ ఆ ఒప్పందాన్ని ఉల్లంఘించింది. దీంతో అందరిలో ఆందోళన కలిగింది. కానీ తుదకు అన్నీ సర్దుకున్నాయి.


ఉగ్రవాద దాడి విరమణ ఎక్కువ మందికి సంతృప్తి కలిగించకపోయినా ఈ యుద్ధం ద్వారా భారత్ కొన్ని లక్ష్యాలను నెరవేర్చుకుంది. తొలిరోజు దాడుల్లోనే పాక్‌లోని అనేక ఉగ్రవాద శిబిరాల్ని, వారి మౌలిక సదుపాయాల్ని భారత్ ధ్వంసం చేసింది. పలువురు కీలకమైన ఉగ్రవాదుల్ని మట్టుబెట్టింది. అణ్వస్త్ర దాడి చేస్తామనే బెదిరింపుల్ని లెక్క చేయబోమని, పాక్ మరోసారి ఉగ్రవాద దాడికి పాల్పడితే యుద్ధమే మా సమాధానమని పాక్‌కే కాదు, ప్రపంచానికి కూడా గట్టి సందేశం ఇచ్చింది. పుల్వామా ఉగ్రదాడి తర్వాత జరిగిన బాలాకోట్ దాడులు ఆరేళ్లపాటు పాక్ భారీ ఉగ్రదాడులకు పాల్పడకుండా నిరోధించగలిగాయి. ఇప్పుడు భారత్ మరింత తీవ్రంగా స్పందించడంతో ఉగ్రవాదాన్ని ప్రేరేపించే విషయంలో భవిష్యత్తులో పాక్ ఒకటికి పదిసార్లు ఆలోచించుకోక తప్పదు. పాక్ యుద్ధ విమానాలు, క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడినా ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలతో వాటిని కూల్చడం ద్వారా భారత్ తన సత్తా చాటింది.

### నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్

భారత్ జపాన్‌ను అధిగమించి నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని నీతీ అయోగ్ సీఈఓ బీవీఆర్ సుబ్రమణ్యం తెలిపారు. నీతీ అయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ 10వ సమావేశం అనంతరం ఆయన మీడియా సమావేశంలో భారత ఆర్థిక పురోగతిపై పలు ఆసక్తికర విషయాలు వెల్లడించారు. ఐఎమ్ఎఫ్ డేటా ప్రకారం, భారత ఆర్థిక వ్యవస్థ జపాన్ కంటే పెద్దది. "అమెరికా, చైనా, జర్మనీ దేశాలే ప్రస్తుతం భారత్ కంటే ముందంజలో ఉన్నాయి. ప్రస్తుత ప్రణాళికలకు మనం కట్టుబడి ముందుకు సాగితే వచ్చే 3 ఏళ్లల్లో భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారే అవకాశం ఉంది.

### బంగ్లాదేశ్‌లో మళ్లీ సంక్షోభం..

బంగ్లాదేశ్‌లో మళ్లీ రాజకీయ సంక్షోభం రాజు కుంటున్నది. బంగ్లాదేశ్ ఆర్మీ చీఫ్ వకర్-ఉజ్ జమాన్, తాత్కాలిక ప్రభుత్వ అధినేత మొహమ్మద్ యూనస్‌ల మధ్య విబేధాలే దీనికి కారణం. తన పదవికి రాజీనామా చేస్తానని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ సారథి మొహమ్మద్ యూనస్ హెచ్చరించినట్లు వార్తలు వెలువడిన నేపథ్యంలో దీనికి నిరసనగా మే 24 రాజధాని ఢాకాలో



ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఆయన మద్దతుదారులు ప్రకటించారు. యూనస్‌ను ఐదేళ్లపాటు పదవిలో ఉంచాలి, ముందు సంస్కరణలు-తర్వాతే ఎన్నికలు అంటూ నిరసనకారులు డిమాండు చేశారు.

ఈ ఏడాది డిసెంబర్‌లోగా దేశంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించాలని బంగ్లాదేశ్ ఆర్మీ చీఫ్ వకర్-ఉజ్ జమాన్ పిలుపునిస్తూ దేశ భవిష్యత్తును నిర్ణయించే అధికారం ప్రజా ప్రభుత్వానికి మాత్రమే ఉంటుందని పునరుద్ఘాటించిన నేపథ్యంలో తన పదవికి రాజీనామా చేస్తానని యూనస్ హెచ్చరించినట్లు వార్తలు వచ్చాయి. ఎన్నికలు ఎప్పుడు జరిగినా బంగ్లాదేశ్ అనధికార ప్రధానమంత్రిగా కొనసాగుతున్న యూనస్ పదవీకాలం ముగిసిపోతుంది.

విద్యార్థుల ఉద్యమం హింసాత్మకంగా మారిన దరిమిలా సైన్యం నుంచి వచ్చిన ఒత్తిళ్లకు తలొగ్గి రాజీనామా చేసిన ప్రధాని షేక్ హసీనా గత ఏడాది ఆగస్టు 5న దేశం విడిచి భారత్‌కి పారిపోయారు. ఆర్మీ చీఫ్‌కి వ్యతిరేకంగా మరో ఉద్యమాన్ని నిర్వహించాలన్న ఆలోచనతోనే యూనస్ రాజీనామా బెదిరింపులు చేస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతున్నది. ప్రస్తుత రాజకీయ వాతావరణం, నిరసనల మధ్య తన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించలేకపోతున్న కారణంగానే రాజీనామా చేయాలని యూనస్ యోచిస్తున్నట్లు విద్యార్థులు ఏర్పాటు చేసుకున్న నేషనల్ సిటిజన్ పార్టీ(ఎన్‌సీపీ) కన్వీనర్, విద్యార్థి ఉద్యమ నాయకులలో ఒకరైన నహీద్



ఇస్లామ్ తెలిపారు.

విద్యార్థులు, ఇస్లామిస్టు మూకలను తన సొంత సైన్యంగా వాడుకుంటున్న యూనస్ ఎన్నికలు నిర్వహించకుండా అధికారంలో కొనసాగాలని ప్రయత్నిస్తున్నట్లు జోరుగా ఊహాగానాలు సాగుతున్నాయి. 2026 జూన్ లోగా ఎన్నికలు జరుగుతాయని యూనస్ చెబుతున్నప్పటికీ బీఎన్‌పీతోసహా వివిధ రాజకీయ పార్టీలు సత్వర ఎన్నికలను కోరుతున్నాయి. అయితే ఆర్మీ చీఫ్ జమాన్ మాత్రం యూనస్ సారథ్యంలోని మధ్యంతర ప్రభుత్వం డిసెంబర్‌లోగా ఎన్నికలు నిర్వహించాల్సిందేనని హెచ్చరికలు జారీచేశారు. దీంతో ఆయనను పదవీచ్యుతుడిని చేసేందుకు విద్యార్థులు, ఇస్లామిస్టు మూకలను యూనస్ వాడుకునే అవకాశం ఉందన్న అనుమానాలు కూడా బలంగా వ్యాపిస్తున్నాయి. బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ సారథి మొహమ్మద్ యూనస్ రాజీనామా యోచన కూడా నాటకమేనని, వాస్తవానికి ఆయనకు పదవిని వీడే ఆలోచన లేదని తెలుస్తోంది.

### భారత్‌తో రక్షణ కాంట్రాక్టు రద్దు

కోల్‌కతాకు చెందిన ప్రభుత్వ రంగ నౌకా నిర్మాణ సంస్థ గార్డెన్ రీచ్ షిప్‌బిల్డర్స్ అండ్ ఇంజనీర్స్ లిమిటెడ్‌తో రూ. 180.25 కోట్ల రక్షణ ఒప్పందాన్ని బంగ్లాదేశ్ రద్దు చేసుకుంది. భారత్‌తో దౌత్య సంబంధాలు క్షీణిస్తున్న నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. తమ రక్షణ ఆర్డర్‌ను రద్దు చేసుకున్నట్లు బంగ్లాదేశ్ ప్రభుత్వం స్టాక్ ఎక్స్ఛేంజీకి నోటిఫై చేసింది. ఇతర దేశాలకు జరిగే బంగ్లాదేశీ కార్గో ఎగుమతులకు భారత్‌లో ట్రాన్స్‌షిప్‌మెంట్ సౌకర్యాలు రద్దు చేయాలని భారత్ ఇటీవల తీసుకున్న నిర్ణయానికి ప్రతీకారంగా బంగ్లాదేశ్ ఈ చర్యకు పాల్పడినట్లు భావిస్తున్నారు.

### 'టాకింగ్ ట్రీ'

ఐర్లాండ్ రాజధాని డబ్లిన్‌లోని ట్రినిటీ కాలేజీ శాస్త్రవేత్తలు 'టాకింగ్ ట్రీ' అనే వినూత్న ప్రాజెక్టును చేపట్టడం ద్వారా మనుషులు నేరుగా వృక్షాలతోనే సంభాషించేందుకు వీలుకల్పించే టెక్నాలజీని అభివృద్ధి చేశారు. చెట్ల నుంచి వెలువడే బయో ఎలక్ట్రికల్ సిగ్నల్స్‌ను కృత్రిమ మేధస్సు (ఏఐ)తోపాటు అధునాతన సెన్సర్ల సాయంతో మానవ భాషగా మార్చడం ద్వారా పర్యావరణ సంరక్షణకు సరికొత్త దారులు తెరిచారు. ఈ టెక్నాలజీ ద్వారా నేలలోని తేమ, పీహెచ్ స్థాయి, గాలిలోని తేమ, ఉష్ణోగ్రత, సూర్యకాంతి తదితర పర్యావరణ అంశాలను ఈ సెన్సర్లు గుర్తిస్తాయి. ఆ డాటాను చెట్టు నుంచి వెలువడే బయో ఎలక్ట్రికల్ సిగ్నల్స్‌తో సమన్వయం చేస్తారు. తర్వాత ఆ సిగ్నల్స్‌ను ఏఐ సాయంతో మానవ భాషలోకి అనువదిస్తారు. తద్వారా వృక్షాలు తమ అనుభవాలను మనుషులకు తెలియజేసే వీలు కల్పించారు. పర్యావరణ సంరక్షణే ప్రధాన లక్ష్యంగా అభివృద్ధి చేసిన ఈ సాంకేతికతను శాస్త్రవేత్తలు ట్రినిటీ కాలేజీలోని 200 ఏళ్లనాటి 'లండన్ ప్లేన్' వృక్షానికి అనుసంధానించారు. అనంతరం ఓ వ్యక్తి ఆ చెట్టుతో సంభాషించగలిగాడు.

### అందాల పోటీలలో వివాదాలు

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న మిస్ వరల్డ్ 2025 అందాల పోటీలను వివాదాలు చుట్టుముడుతున్నాయి. పోటీలకు వచ్చిన ప్రపంచ సుందీమణులను రాష్ట్రంలోని యాదగిరిగుట్ట తదితర పర్యాటక ప్రదేశాల సందర్శనకు తీసుకెళ్లారు. రామప్ప ఆలయం సందర్శన సమయంలో అందాల పోటీకి వచ్చిన సుందరీమణుల పాదాలను స్థానిక మహిళలతో కడిగిండచం విమర్శకు దారి తీసింది. అందాల భామలకు ఇచ్చిన ఖరీదైన విందు, బహుమతులుగా బంగారం వంటి ఖరీదైన కానకలు ఇవ్వటం ఎన్నో వివాదాలకు దారి దీసింది. ఈ అందాల పోటీల నిర్వాహ కులపై అసంతృప్తితో మిస్ ఇంగ్లండ్ మిల్లా మాగి ఈ పోటీల నుంచి తప్పుకుంది. పోటీల నుంచి తప్పుకున్న తర్వాత 'ది సన్' న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మిస్ ఇంగ్లండ్ మిల్లా మాగీ పోటీ నిర్వాహకులపై తీవ్ర ఆరోపణలు చేసింది. పోటీ నిర్వాహకులు తనను ఓ వేశ్యగా చూస్తున్నారంటూ సంచలన ఆరోపణలు చేసింది. తనతో కొందరు అగౌరవంగా ప్రవర్తించారని చెప్పుకొచ్చింది. వినోదం కోసం మమ్మల్ని వీధుల్లో తిప్పారని ఆవేదన వ్యక్తం చేసింది. తనకు చాలా అసౌకర్యంగా అనిపించిందని అందుకే మనస్తాపంతో పోటీల నుంచి తప్పుకున్నట్లు చెప్పింది. కొందరిని సంతృప్తి పరిచేందుకు కోతుల్లా ప్రదర్శన ఇచ్చేందుకు మేం అక్కడున్నాం. అలాంటి పరిస్థి



తుల్లో ఉండాల్సి వస్తుందని నేను కలలో కూడా ఊహించుకోలేదు. చాలా అగౌరవంగా అనిపించింది' అని ది సన్‌తో మిల్లా తన ఆవేదనను చెప్పుకుంది. తెలంగాణ ప్రజల సొమ్ము రూ.250 కోట్లు ఖర్చు పెట్టి మరీ అంతర్జాతీయంగా కాంగ్రెస్ సర్కార్ తెలంగాణ రాష్ట్ర, పరువును తీసిందని బీఆర్ఎస్ పార్టీ ఆరోపించింది.

మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్‌కు ఈనెల 31న హైటెక్స్‌లో గ్రాండ్ ఫినాలే పోటీ ఉంది. ఇప్పటికే ఈపోటీల్లో ఖండాల వారీగా 24 మంది విజేతలను ఎంపిక చేశారు. అందులో ఇండియా నుంచి నందిని గుప్తా ఉన్నారు. ఫైనల్ రౌండ్‌లో ప్రపంచ సుందరి ఎవరో ఈనెల 31న తేలనున్నది.

# డియస్సీ టెట్ ప్రత్యేకం జాగ్రఫీ



## అడవులు - గిరిజనులు

**1. చెంచులను గురించి తెలిపే క్రింది వానిలో సరికానిది?**
1. అడవిని తల్లిగా భావిస్తారు.
2. చెంచుల నివాసాలు - పెంటల
3. చెంచుల గ్రామ పెద్ద - పిల్లాస్
4. చెంచుల ముఖ్యమైన పూజ - లింగయ్యస్వామి, చెంచులక్ష్మి పూజ.

**2. తెలంగాణ రాష్ట్రంలో నల్లమల అడవుల్లో నివసించే చెంచులు ఏ జిల్లాకు చెందుతారు?**
1. నాగర్‌కర్నూల్ 2. మిర్యాలగూడ
3. భువనగిరియాదాద్రి 4. మహబూబాబాద్

**3. గోండు జాతి గిరిజనులు నివసించు ప్రాంతం**
1. నల్లమల అడవులు 2. ఆదిలాబాద్ అడవులు
3. అరకులోయ ప్రాంతం
4. శేషాచలం కొండలు.

**4. గోండులు ఆరాదించే అకిపెన్ గోండుల యొక్క ?**
1. వ్యవసాయ దేవత 2. యుద్ధ దేవత
3. వేటకు దేవత 4. గ్రామ దేవత

**5. క్రింది వాటిని జతపరచుము**

| అడవులు | పెరిగే ప్రాంతం |
|---|---|
| 1. మడ అడవులు | ఎ. సముద్ర అలల ప్రభావిత ప్రాంతాలు. |
| 2. ముళ్ళ అడవులు | బి. చాలా తక్కువ వర్షపాతం అధిక ఉష్ణోగ్రతలు ఉండే ప్రాంతాలు. |
| 3. ఆకురాల్చే అడవులు | సి. కొన్ని నెలల పాటు వర్షాలు పడి, సం.లో అధిక భాగం పొడిగా, వెచ్చగా ఉండే ప్రాంతం. |
| 4. సతత హరిత అడవులు | డి. ఎక్కువ వర్షపాతం ఉష్ణోగ్రతలు ఉండే ప్రాంతాలు. |

1. 1-ఎ,2-బి,3-సి,4-డి
2. 1-డి,2-సి,3-బి,4-ఎ
3. 1-బి,2-డి,3-ఎ,4-సి
4. 1-సి,2-డి,3-బి,4-ఎ

**6. గోండు గిరిజనులు తన తలపై నెమలి పించాలను అలంకరించుకొని చేసే సంప్రదాయ నృత్యం?**
1. కథకళి 2. లంబాడి
3. గుస్సాడి 4. కూచిపూడి

**7. చెంచుల జీవన విధానంలో భాగమైన పెంటలు అనగా**
1. చెంచుల గ్రామ ఆలయం
2. చెంచుల గుడిసెలు
3. చెంచుల పంచాయితీ ప్రాంతాలు
4. చెంచుల ముఖ్య పండుగ



**8. రమేష్ తెలంగాణ రాష్ట్రంలోని నాగర్ కర్నూల్ జిల్లాలో గల నల్లమల అటవీ ప్రాంతంలో సంచరించినట్లయితే ఏ రకమైన గిరిజన తెగల జీవనవిధానంను తెలుసుకోవచ్చు?**
1. గోండు గిరిజనులు 2. కోయ గిరిజనులు
3. లంబాడీ గిరిజనులు 4. చెంచు గిరిజనులు

**9. తెలంగాణ రాష్ట్రంలో గోండులకు నాగోబా జాతర ఏ జిల్లాలో జరుగుతుంది?**
1. ఆదిలాబాద్ 2. నాగర్ కర్నూల్
3. నల్గొండ 4. కరీంనగర్

**10. క్రింది వానిలో దుస్తుల తయారీని వరుస క్రమంలో అమర్చండి.**
1. అద్దడం, నేయడం, కుట్టడం, నానబెట్టడం
2. నేయడం, అద్దడం, నానబెట్టడం, కుట్టడం
3. నానబెట్టడం, నేయడం, అద్దడం, కుట్టడం
4. నేయడం, కుట్టడం, నానబెట్టడం, అద్దడం.

**జవాబులు :**
1)3, 2)1, 3)2, 4)4, 5)1, 6)3, 7)2, 8)4, 9)1, 10).3



పాదం సుధాకర్
ఫ్యాకల్టీ

(గత సంచిక తరువాయి)

**20)2011 భారత జనగణన ప్రకారము జనసాంద్రత అత్యల్పంగా ఉన్న రాష్ట్రం?**
1) త్రిపుర 2) మణిపూర్
3) అరుణాచల్‌ప్రదేశ్ 4) నాగాలాండ్

**21)'సున్నా' జనాభా పెరుగుదల రేటు దగ్గర వరకూ వస్తున్న దేశం?**
1) యు.ఎస్.ఎ. 2) రష్యా
3) చైనా 4) ఫ్రాన్స్

**22)2011 భారత జనగణన ఎన్ని జిల్లాల్లో జరిగింది?**
1) 610 2) 620
3) 630 4) 640

**23)2011 భారత జనగణన ప్రకారము ఇండియాలో గ్రామీణ జనాభా అధికంగా ఉన్న రాష్ట్రం?**
1) ఉత్తరప్రదేశ్ 2) మధ్యప్రదేశ్
3) మహారాష్ట్ర 4) పంజాబ్

**24) మొత్తం ప్రపంచ జనాభాలో భారతదేశ జనాభా శాతమెంత?**
1) 6% 2) 16%
3) 36% 4) 36%

**25) ప్రస్తుతం ప్రపంచంలోని జనాభా ఎంత?**
1) 5.6 బిలియన్లు 2) 5.8 బిలియన్లు
3) 6.4 బిలియన్లు 4) 7 బిలియన్లు

**26)భారతదేశంలో జనాభా పెరుగుదల అధారంగా ఏ సంవత్సరంలో గొప్ప విభజన సంవత్సరంగా పేర్కొనబడింది?**
1) 1921 2) 1951
3) 1947 4) ఏదీకాదు

**27)1921 భారతదేశ జనాభా లెక్కల ప్రకారము దేశ జనాభా గణనీయంగా పడిపోవటానికి కారణం?**
1) మొదటి ప్రపంచ యుద్ధం 2) ఇన్ఫ్లూయెంజా
3) కరువు 4) బెంగాల్ విభజన

**28)వాటికన్ సిటీ తర్వాత జనాభాలో ప్రపంచంలో అతి చిన్న దేశం?**
1) మొనాకో 2) నౌరు
3) తువాలు 4) మల్టా

**29)2011 భారత జనగణన ప్రకారము మొత్తం కుటుంబాల సంఖ్య?**
1) 246,692,667 2) 346,692,667
3) 446,692,667 4) 546,692,667

**30)2011 భారత జనగణన ప్రకారము అత్యధిక జనసాంద్రత గల రాష్ట్రము ఏది?**
1) బీహార్ 2) కేరళ
3) హర్యానా 4) మహారాష్ట్ర

**31)భారతదేశంలో పెరుగుతున్న జనాభా శాతం ఎంత?**
1) 17.4% 2) 17.5%
3) 17.6% 4) 17.7%

**32)2011 భారత జనగణన ప్రకారము ఏ రాష్ట్రంలో అధికంగా నగర జానాభా ఉంది?**
1) కర్ణాటక 2) కేరళ
3) తమిళనాడు 4) ఆంధ్రప్రదేశ్

**33)2011 భారత జనగణన ప్రకారము సంఖ్యాపరంగా ఆంధ్రప్రదేశ్ పొందిన స్థానం?**
1) 4వస్థానం 2) 10వ స్థానం 3) 6వ స్థానం 4) 8వ స్థానం

**34)ఇండియా రిపబ్లిక్ అయినపుడు జనాభా?**
1) 36 కోట్లు 2) 37 కోట్లు
3) 38 కోట్లు 4) 39 కోట్లు

**35)దేశంలో పట్టణ ప్రాంతాల్లోని ముస్లిం జనాభాలో ఎంత శాతం పేదలు ఉన్నారు?**
1) 33.9% 2) 31.9%
3) 29.9% 4) 28.9%

**36)ఇటీవల అమెరికన్ సమాచారం ప్రకారము, అమెరికాలో భారతీయుల సంఖ్య ఎంత?**
1) 31 లక్షలు 2) 35 లక్షలు
3) 36 లక్షలు 4) 38 లక్షలు

**37) ఇటీవల అమెరికన్ సమాచారం ప్రకారము 2010లో అమెరికా జనాభా ఎంత ?**
1) 30.87 కోట్లు 2) 32.87 కోట్లు
3) 29.87 కోట్లు 4) 28.87 కోట్లు

**38)ఇటీవల అమెరికన్ సమాచారం ప్రకారము అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న భారతీయుల సంఖ్య ఎంత ?**
1) 2.4 లక్షలు 2) 1.4 లక్షలు
3) 3.4 లక్షలు 4) 4.4 లక్షలు

**39)ఇటీవల అమెరికన్ సమాచారం ప్రకారము అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న విదేశీయుల సంఖ్య ఎంత**
1) 1.15 కోట్లు 2) 2.15 కోట్లు
3) 1.75 కోట్లు 4) ఏదీకాదు

**40)2011 భారతదేశ జనాభా లెక్కల ప్రకారము ఇండియాలో 10 లక్షల పైన జనాభా ఉన్న పట్టణాలు ఎన్ని ఉన్నాయి?**
1) 53 2) 63
3) 43 4) 33

## డియస్సీ గ్రూప్-1, గ్రూప్-2 జె.ఎల్., జాగ్రఫీ



**41)ప్రపంచంలో 3వ అత్యధిక జనాభా గల దేశం?**
1) చైనా 2) బ్రెజిల్
3) అమెరికా 4) రష్యా

**42)ఏ సంవత్సరానికి భారత జనాభా చైనా జనాభాను మించుతుంది?**
1) 2019 2) 2020
3) 2029 4) 2030

**43)2011 భారతదేశ జనాభా లెక్కల ప్రకారము ఇండియా కుటుంబాలలో 63.2 శాతానికి టెలిఫోన్ సౌకర్యం ఉంది. కాని ఎంత శాతానికి మాత్రమే మరుగుదొడ్డి సౌకర్యం ఉంది?**
1) 46.9% 2) 36.9%
3) 26.9% 4) 56.9%

**44)2011 భారతదేశ జనాభా లెక్కల ప్రకారము గత దశాబ్దంగా ఇండియాలో రైతుల సంఖ్య ఎంత పడిపోయింది?**
1. 6 మిలియన్లు 2) 7 మిలియన్లు
3) 8 మిలియన్లు 4) 9 మిలియన్లు

**45)2025 నాటికి ప్రపంచంలో అతి పెద్ద పట్టణ జనాభా సమూహంతో 39 మిలియన్లు జనాభా ఉండే నగరం ఏది?**
1) టోక్యో 2) న్యూఢిల్లీ
3) న్యూయార్క్ 4) ముంబాయి

**46)ప్రపంచ జనాభాలో ఎంత శాతం ఆసియా ఖండంలో నివసిస్తున్నారు?**
1) సుమారు 30% 2) సుమారు 45%
3) సుమారు 55% 4) సుమారు 65%

**47)కింది వానిలో ఏ చిత్రపటము సిటీ జనాభాను చూపించటానికి వీలవుతుంది?**
1) క్యూబ్ పటము 2) గుండ్రము పటము
3) రింగు పటము 4) పై డయాగ్రమ్

**48)2011లో భారతదేశంలో జనాభా పరంగా 10వ పెద్ద రాష్ట్రం?**
1) పశ్చిమ బెంగాల్ 2) బీహార్
3) ఆంధ్రప్రదేశ్ 4) మహారాష్ట్ర

**49)2011లో ఆంధ్రప్రదేశ్‌లో జనాభా ఎంత?**
1) 4కోట్ల 97 లక్షలు
2) 9కోట్ల 56 లక్షలు 3) 10కోట్ల 46 లక్షలు
4) 7కోట్ల 96 లక్షలు

**50)2011 భారత జనగణన ప్రకారము హైదరాబాద్ నగర జనాభా**
1) 72.49 లక్షలు 2) 74.49 లక్షలు
3) 76.49 లక్షలు 4) 77.49 లక్షలు

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 21.4 | 22.4 | 23.1 | 24.2 |
| 25.4 | 26.1 | 27.2 | 28.3 |
| 29.1 | 30.1 | 31.3 | 32.3 |
| 33.2 | 34.1 | 35.1 | 36.1 |
| 37.1 | 38.1 | 39.1 | 40.1 |
| 41.3 | 42.4 | 43.1 | 44.4 |
| 45.1 | 46.3 | 47.3 | 48.3 |
| 49.1 | 50.4 | | |

# AP/TG TET, DSC స్పెషల్

# బయాలజీ





1. మోచేయి, భుజం, మెడ వంచడానికి, తిప్పడానికి సహాయపడేవి?
   1. కాళ్ళు   2. కీళ్ళు
   3. ఎముకలు   4. కండరాలు
2. మన మెడను తలతో కలిపే కీలు?
   1. బంతిగిన్నె కీలు   2. బొంగరపు కీలు
   3. మడతబందు కీలు   4. జారుడు కీలు
3. కదలని కీళ్ళు మన శరీరంలో ఈ భాగంలో ఉంటాయి?
   1. తలలోని ఎముకల మధ్య
   2. కాలిమడమ, మణికట్టు
   3. వెన్నుముకలో
   4. తొడ ఎముకలలో
4. మానవుడు పుట్టినపుడు ఎన్ని ఎముకలు ఉంటాయి?
   1. 206   2. 300
   3. 639   4. 306
5. మన శరీరంలోని ఎముకల ఆకారాలను చూపే కిరణాలు?
   1. గామా కిరణాలు   2. ఎక్స్ కిరణాలు
   3. ఆల్ఫా కిరణాలు   4. ఫోటానులు
6. యుక్తవయస్సులో మానవునిలో ఎముకల సంఖ్య?
   1. 206   2. 300
   3. 639   4. 650
7. ఛాతి, ఎముకలు, వెన్నెముకను కలిపి ఇలా పిలుస్తారు?
   1. ఉదర పంజరం   2. పార్శ్వ పంజరం
   3. ఉరః పంజరం   4. ఊర్ధ్వ పంజరం
8. వీపు మధ్య భాగంలో పొడవైన ఎముకల నిర్మాణం ఉంటుంది?
   1. వెన్నుపాము   2. ఉదర నాడీదండం
   3. వెన్నుముక   4. పృష్టవంశం
9. ఛాతికి ఇరువైపులా ఎన్ని ప్రక్కటెముకలు ఉంటాయి?
   1. 26   2. 14
   3. 30   4. 12
10. అనేక ఎముకలు కలిసి ఏర్పడిన నిర్మాణమే?
   1. పుర్రె   2. వెన్నుముక
   3. కపాలం   4. ముఖము
11. దీని శరీరం ఒక చివర నుండి మరొక చివరికి అనేక వలయాలతో నిర్మించబడినది?
   1. నత్త   2. వానపాము
   3. బొద్దింక   4. పాము
12. జతపరచండి

| జంతువు | కదలటానికి ఉపయోగపడే భాగం |
|---|---|
| 1. పాము | ఎ. ఆరుకాళ్ళు |
| 2. చేప | బి. మొత్తం శరీరం |
| 3. పక్షి | సి. వాజాలు |
| 4. కీటకం | డి. రెక్కలు, కాళ్ళు |

   1. 1-ఎ,2-సి,3-బి,4-డి
   2. 1-బి,2-సి,3-డి,4-ఎ
   3. 1-బి,2-డి,3-సి,4-ఎ
   4. 1-ఎ,2-బి,3-సి,4-డి
13. అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ఐక్యరాజ్యసమితి ఏ రోజును ప్రకటించింది?
   1. జూన్ 12   2. జులై 21
   3. జూన్ 21   4. జులై 12
14. క్రింది వానిలో శరీర వీపు భాగంలో గుండ్రటి కర్పరం కలిగిన జీవి?
   1. నత్త   2. పక్షి
   3. బొద్దింక   4. ఎద్దు
15. సరికాని జతను గుర్తించండి?
   1. భుజం - పూర్తిగా తిరుగుతుంది
   2. మోచేయి - ఒకవైపు వంగుతుంది
   3. తల - ఒకవైపు వంగుతుంది
   4. మెడ - పాక్షికంగా తిరుగుతుంది
16. బొద్దింకలో గల కాళ్ళ సంఖ్య?
   1. 6 జతలు   2. 4 జతలు
   3. 2 జతలు   4. 3 జతలు
17. చేపలలోని చలనావయాలు?
   1. వాజాలు   2. పడవ ఆకార శరీరం
   3. తోక   4. పైవన్నీ
18. నీటిలో ఈదగలిగే పక్షులు?
   1. చిలుక, పావురం   2. కాకి, కోకిల
   3. బాతు, హంస   4. గ్రద్ద, పిచ్చుక
19. ప్రాచీన భారతీయ సంప్రదాయం యొక్క అమూల్యమైన బహుమతి?
   1. హోమియో   2. యునాని
   3. సిద్ధ   4. యోగా
20. పక్షులలో రెక్కలుగా మార్పు చెందిన నిర్మాణాలు?
   1. ముందుజత కాళ్ళలోని ఎముకలు
   2. వెనుక జత కాళ్ళలోని ఎముకలు
   3. ఉరః పంజరంలోని ఎముకలు 4. పైవన్నీ
21. గైట్ ఆఫ్ యానిమల్స్ రచయిత?
   1. సోక్రటీస్   2. ప్లేటో
   3. అరిస్టాటిల్   4. కాంట్
22. క్రింద వానితో సరైన వాక్యము?
   1. కండరాలు జంటగా పనిచేస్తాయి
   2. కదలికకు కండరాలు అవసరం (మానవునితో)
   3. ఎముకను కదిలించడానికి రెండు కండరాలు కలిసి పనిచేయాలి.
   4. పైవన్నీ
23. నడుము, ఎముక, తొడ ఎముక మధ్య ఉండే కీలు?
   1. జారెడు కీలు   2. బొంగరపు కీలు 3 . మడత బందు కీలు   4. బంతిగిన్నె కీలు
24. మన శరీరంలో మృదులాస్థి కలిగిన భాగాలు?
   1. చెవితమ్మె   2. శరీరంలోని కీళ్ళు
   3. ముక్కుచివర   4. పైవన్నీ
25. సంకోచించినపుడు కండరం ఎలా మారుతుంది?
   1. పొట్టిగా   2. ధృఢంగా
   3. మందంగా   4. పైవన్నీ

## శరీర కదలికలు




**జవాబులు :**

1)2, 2)2, 3)1, 4)2, 5)2, 6)1, 7)3, 8)3, 9)4, 10)1, 11)2, 12)2, 13)3, 14)1, 15)3, 16)4, 17)4, 18)3, 19)4, 20)1, 21)3, 22)4, 23)4, 24)4, 25)4



D. Sai Sree Reddy
Content Writer
Cell 830944067

# SSC, RRB, PSC Police, Bank Exams

# REASONING Mising Numbers

Mising Numbers

Q. Find the missing number?

216 → 64, 125
729 → 343, ?
27 → 1, 8

a. 64   b. 334
c. 501   d. 512

Ans. : d) 512

Explanation : All cube values are increasing order.

64=4x4x4=$4^3$
125=5x5x5=$5^3$
216=6x6x6=$6^3$
Similarly :
343 = 7x7x7=$7^3$
512=8x8x8=$8^3$
729=9x9x9=$9^3$
Similarly :
1=1x1x1=$1^3$
8=2x2x2=$2^3$
27=3x3x3=$3^3$

Q. Find the missing number :

4, 9 → 16
1, 4 → 9
9, 16 → ?

A) 25   B) 3   C) 9   D) 5

Ans. : A) 25

Explanation :
4=2x2=$2^2$
9=3x3=$3^2$
16=4x4=$4^2$
Similarly
1=1x1=$1^2$
4=2x2=$2^2$
9=3x3=$3^2$
Similarly
9=3x3=$3^2$   16=4x4=$4^2$
25=5x5=$5^2$

Q. Finding the missing Number :

Triangle 1: top 4, bottom-left 9, bottom-right 6, centre 38
Triangle 2: top 8, bottom-left 11, bottom-right 9, centre 56
Triangle 3: top 12, bottom-left 11, bottom-right 13, centre ?

A. 78   B. 72
C. 90   D. 108

Ans. : (B) 72

Explanation :Adding the three corner number and multiply with total number. 9+6+4=19. Multiply with 2 =19x2=38. Triangle center Number.

Similarly
11+9+8=28. Multiply with 2
28x2=56. Triangle center number.
Similarly
11+13+12=36. Multiply with 2
36x2=72. Answer.

Q. Find the missing number

| | | | | | |
|---|---|---|---|---|---|
| 5 | 7 | 7 | 5 | 6 | 2 |
| 99 | | 94 | | ? | |
| 4 | 3 | 4 | 2 | 1 | 3 |

A) 38   B) 45   C) 50   D) 52

Ans. : (C) 50

Explanation : Each corner values squaring and adding total.

$5^2$=5x5=25,   $7^2$=7x7=49
$3^2$=3<None>x3=9,   $4^2$=4x4=16
Now total is 99.   Similarly
$7^2$=7x7=49,   $5^2$=5x5=25
$2^2$=2x2=4,   $4^2$=4x4=16
Now, total is 94
$6^2$=6x6=36,   $2^2$=2x2=4
$3^2$=3x3=9,   $1^2$=1x1=1
Now, total is 50.



Dr. M.Reddi Ramu,
Professor, Viswam Engineering College (Autonomous),
Madanapalli

# వీక్లీ రౌండప్

## అంతర్జాతీయం

మే 19 - మే 25

- అసమంజసమైన డిమాండ్ల ద్వారా తమపై ఒత్తిడి పెంచ దానికి ప్రయత్నిస్తే ప్రజా మద్దతుతో కార్యాచరణ చేపట్టవలసి వస్తుందని బంగ్లాదేశ్ ఆపద్ధర్మ ప్రభుత్వ ముఖ్య సలహాదారు మొహమ్మద్ యూనస్, ఆయన సహాయకులు హెచ్చరించారు. దేశంలో డిసెంబర్ లోగా ఎన్నికలు నిర్వహించాలని ఆర్మీ చీఫ్ జనరల్ వకర్ ఉజ్ జమాన్, ఖలీదా జియా సారథ్యంలోని బంగ్లాదేశ్ నేషనలిస్టు పార్టీ నుంచి వస్తున్న డిమాండ్ల నేపథ్యంలో ఈ హెచ్చరిక చేశారు.
- ఎనర్జీ డ్రింక్స్‌ను తాగడం వల్ల బాలలకు గుండె జబ్బుల ముప్పు ఉంటుందనే అధ్యయనాల నేపథ్యంలో రష్యా 18 ఏళ్ల లోపు వయసు గల బాలలు వీటిని తాగరాదని ఓ చట్టాన్ని ఆమోదించింది.
- పాకిస్థాన్ సైన్యాధ్యక్షుడు జనరల్ ఆసిమ్ మునీర్‌కి ఫీల్డ్ మార్షల్‌గా పదోన్నతి కల్పించింది.
- మార్స్-జుపిటర్ గ్రహాల మధ్య ఘనీభవించిన మహా సముద్రం ఉందని నాసా అధ్యయనంలో తేలింది.
- మయన్మార్ తీర ప్రాంతంలో రొహింగ్యా శరణార్థులతో వెళ్తున్న రెండు ఓడలు మునిగి 427 మంది ప్రాణాలు కోల్పోయిఉంటారని ఐరాస ఆందోళన వ్యక్తం చేసింది.
- హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో విదేశీ విద్యార్థుల ప్రవేశాలకు అనుమతి రద్దు చేస్తూ ట్రంప్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఫెడరల్ కోర్టు రద్దుచేసింది.
- అమెరికా ఈ నెల 21న నిర్వహించిన ఆన్‌ఆర్మ్డ్ మినిట్‌మన్-3 ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి (ఐసీబీఎం) ప్రయోగం విజయవంతమైంది.
- జపాన్‌లో బియ్యం సంక్షోభం నెలకొంది. ఫలితంగా వ్యవసాయ శాఖ మంత్రి రాజీనామా చేశారు.
- రొమేనియా కొత్త దేశాధ్యక్షుడిగా నికోసర్ డాన్ ఎన్నికయ్యారు.
- ఇండోనేషియాలోని లెవోటోబిలికి అగ్నిపర్వతం మరోసారి బద్దలైంది.
- అమెరికాపై అంతరిక్షం నుంచి దాడి చేసినా అడ్డుకో గల పటిష్ఠమైన గోల్డెన్ డోమ్ క్షిపణి రక్షణ వ్యవస్థను రూపొందిస్తున్నట్లు అధ్యక్షుడు ట్రంప్ తెలిపారు.
- చైనాకు చెందిన ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థ షియోమీ వైయూ7 మోడల్ సింగిల్ చార్జింగ్‌తో గరిష్ఠంగా 835 కిలోమీటర్లు ప్రయాణించనున్నది.

## రాష్ట్రీయం

మే 19 - మే 25

- కడపలో తొలిసారిగా టీడీపీ మహానాడు నిర్వహి స్తున్నారు.
- తుంగభద్ర డ్యాంలో క్రస్ట్ గేట్ల దురవస్థ కారణంగా ఈ ఏడాది 80 టీఎంసీలకు మించి నీటిని నిల్వ చేయరాదని నిర్ణయం తీసుకున్నారు.
- ఏపీలో మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా రైస్ కార్డు సేవలు, 8 రకాల సివిల్ సప్లయిస్ సేవలు ఆన్‌లైన్‌లో అందుబాటులోకి వచ్చాయి.
- 2047కు వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకునేందుకు ఏపీ ప్రభుత్వం పీ-4 అమలు, డిజిటల్ పాలన, పారిశ్రామిక అభివృద్ధితో పేదరిక నిర్మూలనకు ప్రణాళికలు రూపొందించింది.
- డా.బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో "అంబేద్కర్ అంతర్జాతీయ పరిశోధన కేంద్రం" స్థాపనకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది
- గోదావరి-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టును అడ్డుకోవాలని తెలంగాణ కోరింది.
- కాళేశ్వరంలో సరస్వతీ పుష్కరాలు మే 26 సోమవారంతో ముగిశాయి.
- మిస్ ఇంగ్లండ్ మిల్లా మాగి అందాల పోటీల నుంచి తప్పుకున్నట్లు తెలిపింది.






## జాతీయం

మే 19 - మే 25

- భారత్-పాకిస్థాన్ మధ్య సంధికి మధ్యవర్తిత్వం విష యం వివాదాస్పదమైన నేపథ్యంలో అమెరికా పాత్రపై కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్ స్పందించారు. కాల్పుల విరమణపై రెండు దేశాలు నేరుగా చర్చలు జరిపాయన్నారు. మే 10న జరిగిన అవగాహన ఒప్పందం న్యూఢిల్లీ-ఇస్లామాబాద్ మధ్య జరిగిన ప్రత్యక్ష చర్చల ఫలితమని స్పష్టం చేశారు. రెండు దేశాల ప్రతినిధులు హాట్‌లైన్ ద్వారా చర్చించినట్లు చెప్పారు.
- అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలు, అత్యాధునిక సదుపాయాలతో వివిధ రాష్ట్రాల్లో అభివృద్ధి చేసిన 103 అమృత్ భారత్ రైల్వే స్టేషన్లను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. అమృత్ భారత్ స్టేషన్ పథకం లో భాగంగా మొత్తం 18 రాష్ట్రాల్లో తీర్చిదిద్దిన వీటిని రాజస్థాన్‌లోని బికనీర్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. 103 అమృత్ భారత్ రైల్వే స్టేషన్ల జాబితాలో తెలంగాణ లోని బేగంపేట, కరీంనగర్, వరంగల్ రైల్వేస్టేషన్లు, ఏపీలోని సూళ్లూరుపేట రైల్వే స్టేషన్‌లు ఉన్నాయి. ఆయా ప్రాంతాల సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఈ రైల్వే స్టేషన్ల ముఖ ద్వారాలు, ప్రధాన భవనాల నిర్మాణం చేపట్టారు.



- ప్రఖ్యాత టైమ్ మ్యాగ జైన్ తొలిసారిగా దాతృత్వశీలుర జాబి తాను విడుదల చేసింది. 2025 ఏడాదికిగానూ దాతృత్వంలో టాప్-100 జాబితాలో మన దేశం నుంచి పారిశ్రామికవేత్త ముఖేశ్ అంబానీ దంపతులు, విప్రో మాజీ చైర్మన్ అజీమ్ ప్రేమ్‌జీ, జెరోదా సహ వ్యవస్థాపకుడు నిఖిల్ కామత్‌లకు స్థానం లభించింది.
- జమ్ముకశ్మీర్ మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్‌పై సమోదైన అవినీతి కేసులో కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) చార్జిషీట్ దాఖలు చేసింది. కిష్త్వార్‌లోని రూ.2,200 కోట్ల కిరు జలవిద్యుత్ ప్రాజెక్టు టెండర్ల ప్రక్రియలో అక్రమాలు జరిగినట్లు సత్యపాల్ మాలిక్ గతంలో ఆరోపించారు.
- జపాన్‌ను అధిగమించి భారత్ ప్రపంచంలో నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని నీతీ అయోగ్ సీఈఓ బీవీఆర్ సుబ్రమణ్యం తెలిపారు.
- ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు సాధారణానికి ఎనిమిది రోజులు ముందుగానే కేరళను తాకాయి.
- భారత విమానాలకు గగనతలం మూసివేతను జూన్ 24 వరకు పాకిస్థాన్ పొడిగించింది
- భారత్-బంగ్లాదేశ్ మధ్య విభేదాలు రోజురోజుకు ముదురుతున్నాయి. బంగ్లాదేశ్ రూ.180.25 కోట్ల విలువైన రక్షణ కాంట్రాక్టును రద్దుచేసుకున్నది. సముద్రంలో వాడే అత్యాధునిక టగ్ బోట్ నిర్మాణం కోసం ఉద్దేశించిన కాంట్రాక్టు నుంచి వైదొలిగింది.
- కర్ణాటకకు చెందిన రచయిత్రి, సామాజిక కార్యకర్త, న్యాయవాది బాను ముస్తాక్ (77) 'హార్ట్ ల్యాంప్' రచనకుగాను ప్రతిష్ఠాత్మక బుకర్ ప్రైజ్‌ను గెలుచుకున్నారు.
- దేశంలో పూర్తి అక్షరాస్యత సాధించిన తొలి రాష్ట్రంగా మిజోరాం నిలిచింది.
- భారతదేశం ధర్మశాల కాదని వివిధ దేశాల నుంచి వచ్చే శరణార్థులందరికీ ఆతిథ్యం ఇవ్వడం కుదరదని శ్రీలంక శరణార్థి కేసులో సుప్రీంకోర్టు పేర్కొంది.
- యువ క్రికెటర్ శుభ్‌మన్‌గిల్‌ను భారత క్రికెట్ టెస్టు కెప్టెన్‌గా ఇంగ్లండ్ పకక్యటనకు ఎంపిక చేశారు.
- గుజరాత్, కేరళ, పంజాబ్, పశ్చిమబెంగాల్‌లోని 5 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉప ఎన్నికల పోలింగ్ జూన్ 19న నిర్వహించి, జూన్ 23న ఫలితాలు వెల్లడించనున్నట్లు తెలిపింది.

## విద్య, ఉద్యోగ సమాచారం




**TS POLYCET ఫలితాలు విడుదల.**

తెలంగాణ పాలిసెట్ ఫలితాలు విడుదలయ్యాయి. ఈ పరీక్ష రాసిన అభ్యర్థులు తమ ర్యాంక్ కార్డును అధికారిక వెబ్‌సైట్ https:// www.polycet.sbtet.telangana.gov.in నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ ఏడాది పాలిసెట్ పరీక్షకు మొత్తం 1,06,716 మంది దరఖాస్తు చేసుకోగా.. 98,858 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. ఈ పరీక్షలో అర్హత పొందిన వారు పాలిటెక్నిక్ కాలేజీల్లోని ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్, టెక్నాలజీ కోర్సుల్లో అడ్మిషన్లు పొందుతారు. తెలంగాణ పాలిసెట్ 2025 కౌన్సెలింగ్ షెడ్యూల్ త్వరలో ప్రకటిస్తారు. పాలిటెక్నిక్ కోర్సుల్లో మొత్తం కన్వీనర్ కోటా సీట్లే ఉంటాయి. ఇందులో 85 శాతం స్థానికులకు.. మిగిలిన 15 శాతం సీట్లను స్థానికేతర కోటా కింద కేటాయిస్తారు.

**టీజీఆర్‌జేసీ సెట్ ఫలితాలు విడుదల**

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మే 10వ తేదీన నిర్వహించిన టీజీఆర్‌జేసీ సెట్ 2025 ఫలితాలు విడుదలయ్యాయి. ఇంటర్ ఇంగ్లిష్ మీడియంలో ప్రవేశానికి మొత్తం 61,476 మంది పరీక్షలు రాశారు. దీనికి కనీస అర్హత మార్కులు ఉండవు విద్యార్థులు పరీక్షలో చూపిన ప్రతిభ, రిజర్వేషన్ ఆధారంగా ఎంపిక చేస్తారు. తెలంగాణ రాష్ట్రంలోని 35 గురుకుల జూనియర్ కాలేజీల్లో 3000 ఇంటర్మీడియట్ సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఏ విద్యార్థికి ఏ కాలేజీలో సీటు వచ్చిందనే విషయాన్ని మే 24వ తేదీన ఎస్ఎంఎస్ ద్వారా తెలియజేస్తారు.

**AP పోలీస్ కానిస్టేబుల్ మెయిన్స్ హాల్‌టికెట్ విడుదల..**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేయబోతున్న 6,100 పోలీసు కానిస్టేబుల్ పోస్టులకు జూన్ 1వ తేదీన మెయిన్స్ పరీక్ష నిర్వహించనున్నట్లు ఏపీ పోలీసు రిక్రూట్మెంట్ బోర్డు ప్రకటించింది. దేహధారుఢ్య, శారీరక సామర్థ్య పరీక్షల్లో అర్హత సాధించిన 38,910 మంది తుది



పరీక్షకు ఎంపికైనట్లు బోర్డు వెల్లడించింది. విశాఖపట్నం, కాకినాడ, గుంటూరు, కర్నూలు, తిరుపతిల్లోని పరీక్షా కేంద్రాల్లో.. జూన్ 1వ తేదీన ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ జరిగే రాత పరీక్షను జేఎన్‌టీయూ నిర్వహిస్తుంది. ఈ పరీక్షకు సంబంధించిన హాల్‌టికెట్లు మే 23వ తేదీ సాయంత్రం 5 గంటలకు విడుదలయ్యాయి. అధికారిక వెబ్‌సైట్ https://slprb.ap.gov.in/ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసు శాఖలో 6,100 పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీ కోసం 2022 నవంబరు 28న నోటిఫికేషన్ విడుదలైంది. సివిల్ పోలీసు విభాగంలో 3,580 (పురుష, మహిళా అభ్యర్థులు).. ఏపీ స్పెషల్ పోలీసు విభాగంలో 2,520 (పురుష) పోస్టుల భర్తీకి ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానించింది. ప్రాథమిక రాత పరీక్షకు దరఖాస్తు చేసుకున్న 4.90లక్షల మంది 2023 ఫిబ్రవరిలో పరీక్ష రాయగా 95వేల మంది మాత్రమే కనీస అర్హత మార్కులు సాధించారు.

**గ్రామీణ డాక్ సేవక్ మెరిట్ లిస్ట్ విడుదల**

దేశవ్యాప్తంగా భారత తపాలా శాఖ ఆధ్వర్యంలోని వివిధ పోస్టల్ సర్కిళ్లలోని బ్రాంచ్ పోస్ట్ ఆఫీసుల్లో 21,413 గ్రామీణ డాక్ సేవక్ ఉద్యోగ నియామకాలకు సంబంధించి ఫస్ట్ మెరిట్ లిస్ట్ విడుదల చేశారు. తొలుత మార్చి నెలలో మొదటి మెరిట్ లిస్ట్ విడుదల చేశారు. అనంతరం కొద్దిరోజులకు ఏప్రిల్ నెలలో సెకండ్ మెరిట్ లిస్ట్ విడుదల చేశారు. తాజాగా మూడో మెరిట్ లిస్ట్ విడుదల చేశారు. అభ్యర్థులు ఈ ఫలితాలను చెక్ చేసుకోవడానికి అధికారిక వెబ్‌సైట్ https://indiapost-gdsonline.gov.in/ చూడొచ్చు. మొత్తం 21,413 జీడీఎస్ పోస్టుల్లో ఆంధ్రప్రదేశ్ సర్కిల్ పరిధిలో 1215 పోస్టులు, తెలంగాణ సర్కిల్ పరిధిలో 519 చొప్పున పోస్టులను భర్తీ చేస్తారు. ఈ ఉద్యోగాలకు సంబంధించి విడుదల చేసిన మూడో జాబితాలో ఏపీ నుంచి 442 మంది.. తెలంగాణ నుంచి 77 షార్ట్ లిస్ట్ అయ్యారు. మూడో జాబితాకు ఎంపికైన అభ్యర్థులు జూన్ 3లోగా ధ్రువపత్రాలు పరిశీలనకు హాజరుకావాల్సి ఉంటుంది.

**ఈసెట్ పరీక్ష ఫలితాలు**

తెలంగాణ ఈసెట్ పరీక్ష ఫలితాలు విడుదల చేశారు. ఈసెట్ ఫలితాల్లో మొత్తం 93.87 శాతం ఉత్తీర్ణత సాధించారు. మెటలార్జికల్ ఇంజినీరింగ్, బీఎస్సీ మ్యాథ్స్, ఫార్మసీలో 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి తెలిపారు.

**తెలంగాణ ఆర్టీసీ కండక్టర్ల పోస్టులు**

తెలంగాణ రాష్ట్రంలో ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు పద్ధతిలో కండక్టర్ల పోస్టులను నియమించుకునేందుకు కసరత్తు చేస్తోంది. ఇందుకు సంబంధించి తాజాగా మార్గదర్శకాలను సైతం ఖరారు చేసింది. 21 ఏళ్ల నుంచి 35 ఏళ్ల లోపు వయసుతోపాటు పదో తరగతి లేదా తత్సమాన విద్యార్హత ఉన్న కలిగిన వారు ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. ఎంపికైన కండక్టర్లకు ప్రతినెలా చెల్లించే కన్సాలిడేటెట్ జీతం మొత్తం రూ.17,969గా ఆర్టీసీ నిర్ణయించింది.

**ఏపీపీఎస్సీ ఎఫ్ఆర్ఓ పోస్టులకు హాల్‌టికెట్లు విడుదల**

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మెయిన్స్ రాత పరీక్షకు సంబంధించిన హాల్‌టికెట్స్‌ను మే 26వ తేదీ నుంచి అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచనుంది. ఏపీపీఎస్సీ జూన్ 2 నుంచి 4వ తేదీ వరకు మెయిన్స్ పరీక్షలు నిర్వహించనుంది.